సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 44 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 28.05.2025 |
|---|---|---|---|---|


## పేద రైతుల కోసమే

# భూ భారతి

### ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో టెక్నాలజీని వాడాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2 పే

భూభారతి పేద రైతుల కోసం తెచ్చిన చుట్టమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

*- మన చౌరాస్తా, హైదరాబాద్ ప్రతినిధి*





## పసుపు పండుగ

- కడపలో అట్టహాసంగా టీడీపీ మహానాడు
- జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు

4 పే

## చేర్యాల ఆసుపత్రి పనులు

# పూర్తి చేయాలి

- తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను నింపాలి
- జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి



3 లో


వృత్తి విద్య... విజ్ఞానం... ఉద్యోగం...

అధ్యాపకులే యాజమాన్యంగా కార్పోరేట్ స్థాయిలో దిగ్విజయంగా నడిపిస్తున్న...

SSV వొకేషనల్ జూనియర్ కళాశాల

శ్రీ సాయివాణి CO-EDUCATION Courses : MPHW (F), MLT, A&T

సూర్యాపేట రోడ్, HDFC లేదా Union Bank ప్రక్క గల్లీలో, 2వ వీధి కుడివైపున, జనగామ.

Cell : 9032534520, 7989084571, 9550512002, 8919314036

ఆరంభం నుండి అదే సంచలనం - ప్రతి యేటా అదే ప్రభంజనం - అది S.S.V. కే సాధ్యం...

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం S.S.V.కే సాధ్యం.

"ప్రతిభావంతులైన విద్యార్థులను విజేతలుగా నిలపడం అందరికీ సాధ్యం.... కాని ప్రతి విద్యార్థిని విజేతగా నిలపడం S.S.V. కే సాధ్యం"

# 2 నుంచి 9 వరకు'రాజీవ్ యువ వికాసం'

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడిరచారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండిరగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడిరచారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడిరగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.



# పేద రైతుల కోసమే భూభారతి

- ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో టెక్నాలజీని వాడాలి
- ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి



( హైదరాబాద్, మన చౌరాస్తా )

భూభారతి పేద రైతుల కోసం తెచ్చిన చట్టమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమిక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌చార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న ఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్ని చోట్ల రాజకీయ ప్రేరేపిత ఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోవాలని సూచించారు. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు.

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 26 మే 2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు.

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలిసిన దేవరుప్పుల నేతలు

**జనగామ, మన చౌరాస్తా :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ను దేవరుప్పుల నేతలు మంగళవారం కలిశారు. దయాకర్ రావు అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోమర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపిపి కోల్లూరి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ వడ్లకొండ వినయ్, మండల యువజన నాయకులు పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము నర్సింగరావు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో చేర్యాలకు చెందిన ఉట్లపల్లి కిష్టయ్యకు 60 వేలు, పల్లెల రేణుకకు 60 వేలు, గుట్ట మీది శ్రీశైలం కు 60 వేలు, సిహెచ్ రవికి 33 వేలు, పైకం వివేక్ రెడ్డికి 12,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఉడుముల బాల్రెడ్డి, ఉడుముల భాస్కర్ రెడ్డి, చెవిటి లింగం, ఉట్లపల్లి శ్రీనివాస్, ఎండి కాజా, బుట్టి యాదగిరి, పరశురాములు గౌడ్, వెలగల రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నేతలకు వికలాంగుల వినతి



**చేర్యాల, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల బీజేపీ పార్టీ నాయకులను మంగళవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల వికలాంగులు కలిసి చేర్యాలలో వికలాంగుల కమ్యూనిటీ భవనం ఏర్పాటు కోసం మద్దతు తెలపాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలలోని వికలాంగులు అంతా కలిసి రెండువేల మంది వికలాంగులు ఉన్నారాని, తమకు వికలాంగుల కమ్యూనిటీ భవనం ఎంతో అవసరం ఉందన్నారు. అనంతరం బీజేపీ చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ సానుకూలంగా స్పందించి వికలాంగుల ఎల్లవేళలా మద్దతు అందిస్తామని హామీ ఇచ్చాడు. కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు, ఉపాధ్యక్షుడు మోటం గణేష్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, కోశాధికారి పర్వతం మల్లయ్య, సంయుక్త కార్యదర్శి మేకల ఆండాలు, కార్యవర్గ సభ్యులు తాంద్ర సత్తయ్య, తుమ్మలపల్లి అనిల్ కుమార్, సింగారపు యాదగిరి పాల్గొన్నారు.

# మంద కృష్ణకు ఘన స్వాగతం పలకాలి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి, జనగామ జిల్లా ఇంచార్జి పేరెల్లి ఎలీషా మాదిగ పాల్గొని మాట్లాడుతూ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకుని ఈనెల 31న ఢిల్లీ నుంచి వరంగల్ నగరానికి విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ ఘన స్వాగతం పలకాలన్నారు. ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ర్యాలీ ఉంటుందన్నారు. బచ్చన్నపేట మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.






# చేర్యాల ఆసుపత్రి పనులు పూర్తి చేయాలి

- **మొదటిసారిగా ఎండిపోయిన తపాస్‌పల్లి రిజర్వాయర్**
- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాలలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా నిండుకుండలా ఉన్న తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను నీటితో నింపాలని, ఏనాడు తపాస్ పల్లి రిజర్వాయర్ ఎండి పోలేదని నేడు అలాంటి దుర్గతి ఏర్పడిందని అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్ లో చేర్యాల కొమురవెల్లి మద్దూరు, దూల్మిట్ట మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు 16,13,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు పంటలకు మెయింటెనెన్స్ బిల్లులను చెల్లించి వెంటనే మోటార్లను ఆన్ చేయించాలని, తద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నీలిమ ఆసుపత్రిలో ప్రజలకు నిత్యం ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించడం జరిగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీలో సాగునీరు విషయంలో ఎన్నోసార్లు మాట్లాడానని ప్రభుత్వానికి ఎలాంటి స్పందన లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ తపాస్‌పల్లి రిజర్వాయర్ ఎండి పోలేదని, నిండుకుండలా ఉండేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ రిజర్వాయర్ ను నింపాలని ఇక్కడ రైతుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని అన్నారు. అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం కేవలం రూ.6 కోట్ల రూపాయల బిల్లులను చెల్లించకపోవడం వల్ల సాగునీరు అందించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. మహిళలకు 2500 రూపాయల చెల్లింపు, పెన్షన్ల పెంపు లాంటి హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇది కేవలం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుకు పల్లా పరామర్శ

**చేర్యాల, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వ్యాపారవేత్త గందె వేణు గుప్తను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పల్లా వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, గదరాజు చందు తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగపడింది

- **మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**



**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన చిటకోడూరు ఐకేపీ కొనుగోలు కేంద్రం ఎంతగానో ఉపయోగపడిందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం చివరి లారీ ద్వారా ధాన్యం రైస్ మిల్లుకు ధ్యాన్యాన్ని తరలించినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం నుంచి నేటి వరకు 152 లారీలు, 95,434 బస్తాలు మిల్లుకు తరలించినట్టు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి 628 మంది రైతులు ధాన్యం తీసుకు వచ్చారని, ఇందులో సన్నాలు పండించిన రైతులు 56 మంది వీరికి 500 బోనస్ కూడా అందజేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా జనగామ మార్కెట్ పరిదిలో ఉన్న గ్రామాల్లో రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలు సందర్శించి, నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు ఇచ్చి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగంగా కొనుగోలు చేసినట్టు పేర్కొన్నరు. కొనుగోళ్లుకు సహకరించిన ఐకేపీ నిర్వాహకులకు, ప్రభుత్వ అధికారులకు, రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ, మన చౌరాస్తా :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆయన ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను మరింత వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపీడీవో సంపత్ కుమార్ పాల్గొన్నారు.




# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం పథకం అందించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి.రవీందర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మపూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం అప్లికేషన్ చేసుకున్న వారందరికీ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ విషయంపై ప్రకటన చేశారని గుర్తు చేశారు. పైరసీలకు తావు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, దేవర సత్యనారాయణ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల సమ్మయ్య, జాంగిర్ పాల్గొన్నారు.




4 మన చౌరాస్తా AP

Mana Chourasta 28.05.2025 బుధవారం



# పసుపు పండుగ

- కడపలో అట్టహాసంగా టీడీపీ మహానాడు
- జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు

(కడప, మనచౌరాస్తా )

అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడిరచారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీమ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడిరచారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు. అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.



## మహానాడు పేరు అంటేనే తెలుగుదేశం

- **ఈ వేడుక విజయవంతం కావాలి**
- **ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపిన పవన్**

**కడప, మన చౌరాస్తా :** తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగుదేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడి పోయిందని ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాయలసీమ గడ్డపై... కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగ అని వెల్లడిరచారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులకు శుభాభినందనలు తెలిపారు. ప్రజా సేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయని కొనియాడారు. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమని ప్రశంసించారు. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోందని అన్నారు. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.




